



# ఓ గాడ్! మిస్టరీ

ఈమని కోటేశ్వరరావు



"ముందు దేముడు నైవేద్యం ఆరగించాలమ్మా. ఆ తర్వాత నీవు తిందువు గాని... ఒక్క అర గంట ఓపిక పట్టమ్మా!" పన్నెండేళ్ళ చిట్టిబాబుని బుజ్జగించే ప్రయత్నం చేశాడు రామకృష్ణ.

ఏడుపు తారాస్థాయికి పెంచేశాడు చిట్టిబాబు. అంత ఏడుపులోనూ వాడు సంధించిన ప్రశ్న శరాఘాతంలా తగిలింది రామకృష్ణకు.

"దేముడు నైవేద్యం తినటం ఏమిటి? ఒక్క మెతుకు... ఒక్క మెతుకైనా తిన్నాడా ఏనాడన్నా? నిజం చెప్పు డాడీ. అసలు దేముడు ఉన్నాడా?"



## మగాడి సెక్సీస్పాట్

మగాడిలో చాలా సెక్సీగా వుండేది చేతులేనట! ఇది రీనాషా స్టేట్‌మెంట్. న్యూయార్క్ యూనివర్సిటీలో ఎంబిఏ చదివిన ఈ అమ్మాయి ముంబైలో మగాళ్ళకే ప్రత్యేకమైన చెప్పుల దుకాణం నడుపుతోంది. మహామహా సినిమా స్టార్లు, వ్యాపారవేత్తలు చెప్పులు, బూట్లు కొనేది ఈమె షాపులోనే. సముద్రంలో కదిలే రెస్టారెంట్ నడపాలని రీనా ఆశయమట! చెప్పుల షాపు పెట్టి పాదాలను కాకుండా చేతుల్ని పొగడ్డంలో రీనా ఉద్దేశమేమిటో!

పూజ గదిలోంచి ఒక్క ఉదుటున వొచ్చింది సుజాత. చిట్టిబాబు ఒంటిమీద ఒక్కటి చరిచింది. దేవుడే వున్నాడా.. లేడా అని అడుగుతావట్రా వెధవా? మీరలా నీళ్ళు నములుతారేమిటండీ... కర్ర తీసుకుని వాడికి సమాధానం చెప్పక?'' కోపంతో ఊగిపోయింది.

దెబ్బ లెక్కచెయ్యలేదు చిట్టిబాబు. ''కర్రతో కాదు. నోటితో సమాధానం చెప్పండి. ఎక్కడున్నాడు? ఈ గ్రహం మీదా? మిగతా గ్రహాల మీదా? ఈ సూర్య కుటుంబంలోనా.. ఇంకో సూర్యకుటుంబంలోనా? విశ్వంలో ఎక్కడున్నాడు? భూమ్మీదకు ఎట్లా వస్తాడు? అమృతం తాగిన దేవుళ్ళకు ఆకలి వుంటుందా? నైవేద్యం తింటారా?''

చిట్టిబాబు ప్రశ్నిస్తున్నట్టుగా లేదు. చెంపల మీద వాయిస్తున్నట్టుగా వుంది.

సుజాత చెప్పే పురాణ గాథల్నీ, రామకృష్ణ చెప్పే విజ్ఞాన విశేషాల్నీ ఒక్కచోట పేర్చి, కూర్చిన చిట్టిబాబు మది క్షేత్రంలో మొగ్గ తొడుగుతున్న సందేహాలకు సమాధానం కావాలని సుజాతను నిలదీశాడు.

నీళ్ళు నమలడం సుజాత వంతయ్యింది.

* * *

శేషశయ్యపై చేయిని తలగడగా పెట్టుకుని అర మోడ్పు కన్నులతో నిదురలోకి జారబోతున్న విష్ణుభగవానుడు ఉలిక్కిపడి లేచాడు. నాధుని ఉలికిపాటుకి కంగారుపడింది లక్ష్మీదేవి. భర్త ముఖంలో ఇంత గాభరా ఏనాడూ చూడలేదు. పాలభాగంపై శ్వేత బిందువుల్ని తన కొంగుతో అద్దుతూ అడిగింది లక్ష్మీదేవి. ''ఏమైంది స్వామీ?''

''ముల్లోకాల్లో ఎవ్వరైనా ఆపదల్లో చిక్కుకున్నారా?''

విష్ణుమూర్తి చిరాకుపడ్డాడు. ''ఎవ్వరో ఆపదలో వుంటే నేను ఉన్నానుగా ఆదుకోవడానికి''.

''మరి కంగారు ఏల?''

''ఆపదలో పడబోతోంది నేను. నేనేకాదు నాతోపాటు మిగతా దేవుళ్ళందరూ''.

తన స్వామి స్వరం వొణుకుతోంది. హాస్యమాడటం లేదని నిర్ధారించుకుంది.

''విషయం వివరించండి స్వామీ! తోచిన సలహా ఇవ్వగలను'' అనునయంగా అంది.

వివరించే సమయం లేదు. ఒక్క అరఘడియ సమయం మాత్రమే వుంది సమస్య పరిష్కారానికి. తక్షణం శివుణ్ణి కలవాలి'' మాట పూర్తి అయ్యీ కాకుండానే అంతర్ధానమయ్యాడు విష్ణుమూర్తి.

లక్ష్మీదేవికి కంగారు అధికమైంది. ఇంతకు ముందు ఎప్పుడైనా అంతర్ధానం అవ్వాలంటే లేచి నిలబడి అంతర్ధానమయ్యేవాడు. ఇదే మొట్టమొదటి సారి – పడుకున్న నాధుడు పడుకున్నట్లుగా అంతర్ధానమవటం.

* * *

వొంటికి అంటిన బూడిద దులుపుకుంటూ లేచి నిలబడుతున్న విష్ణుమూర్తిని చూసి మతిపోయినంత పనైంది శివుడికి. పరామర్శగా విష్ణుమూర్తికి దగ్గరగా వచ్చాడు శివుడు.

''విన్నావా ఆ పిల్లవాడి ప్రేలాపన?'' హెచ్చుస్వరంతో అడిగాడు విష్ణుమూర్తి.

క్షణం సమయం తీసుకుని అన్నాడు శివుడు ''అమరావతి నివాసి రామకృష్ణ పుత్రుడు చిట్టిబాబు మాటల గురించా?'' నింపాదిగా వున్న శివుణ్ణి చూసి చిర్రెత్తుకొచ్చింది విష్ణుమూర్తికి.

''అన్నీ విని కూడా మిన్నకున్నావన్నమాట.''

''పిల్లవాడు.. పైగా ప్రేలాపన అని నీవే అన్నావుగా! మనకేమిటి ఆదుర్దా?''

''వాడిప్పుడు బాలుడే. వాడే కాబోయే పౌరుడు. రాబోవు తరాలకు వాడు నరనరాన నాస్తికత్వం వారసత్వంగా ఇస్తాడు. అప్పుడు మన ఉనికి ఏం కావాలి?'' విష్ణుమూర్తి ఎంత ఆదుర్దాగా అన్నాడో శివుడు అంత తాపీగా విన్నాడు.

''యుగధర్మం కదా! కలియుగంలో ఇలాంటి నరులు వుందురని మనెరకే కదా!

ప్రతి పదాన్నీ నొక్కుతూ అన్నాడు విష్ణుమూర్తి ''కలియుగాంతానికి నిర్దేశించబడిన సమయం ఇంకా వుంది. ఇంత త్వరగా నరజాతి పాప పంకిలం కావడం యావత్తు సృష్టికే విపత్తు''.

''మన కర్తవ్యం ఏమిటి?''

''ఆ ప్రశ్న కోసమే ఎదురు చూశాడు విష్ణుమూర్తి. ''పాపప్రవాహాన్ని అడ్డుకోవాలి. మన ఉనికి గురించి మానవునికి సందేహం కలగకూడదు. అందుకు నీవూ, నేనూ కార్యరంగంలోకి దిగాలి''.

''నీవు దిగమంటే దిగుతాను... దూకమంటే దూకుతాను చెప్పు''.

''ఆ పిల్లవాడి సందేహం ఏమిటి?''

గుర్తుకు తెచ్చుకుంటూ అన్నాడు శివుడు ''దేవుడున్నాడా? నైవేద్యం తింటాడా?''

''అంటే ఏమిటి? మనం భక్తులు పెట్టే నైవేద్యం తినకపోవడం వల్లనే కదా కొందరు మానవులకు సందేహాలకాస్కారమిచ్చుచున్నది?''

''అవును'' అన్నాడు శివుడు.

''ఇకనుండి మనం నైవేద్యం ఆరగించబోతున్నాం'' దృఢ స్వరంతో అన్నాడు విష్ణుమూర్తి.

ఉలిక్కిపడ్డాడు శివుడు. ''నరజాతి నైవేద్యం మన అమృతానికి సాటి వస్తుందా? ఏం మాట్లాడుతున్నావు?'' విసుగు ధ్వనించింది శివుని మాటల్లో.

''అమృతం వదిలివెయ్యమనలేదు. భక్తులు పెట్టే నైవేద్యం ఆరగిస్తూనే అమృత సేవనం కొనసాగిద్దాం.''

''అదీ, ఇదీ సరిపడుతుందా?'' శివుడు సందేహం వెలిబుచ్చాడు.

''దేవుళ్ళం మనం. మనకు సరిపడక పోవడమేమిటి?''

శివుడికి మాత్రం ఆదర్దాగానే వుంది. ఈ నిర్ణయం పర్యవసానం ఎలా వుంటుందోనని.

"మరి మనం బ్రహ్మతో మాట్లాడాలి" అన్నాడు శివుడు.

"గుళ్ళూ, గోపురాలూ .. పూజలూ నైవేద్యాలు లేనివాడు. మధ్యలో ఆయనతో మాట్లాడేదేమిటి?" విసుక్కున్నాడు విష్ణుమూర్తి.

"అన్నం పరబ్రహ్మ స్వరూపం కదా! అది ముట్టాలంటే ఆయన అనుమతి తప్పనిసరి!" ఇంత సూక్ష్మ విషయం ఎరుగవా అన్నట్లు చూశాడు విష్ణుమూర్తి.

"అవును కదూ. పద. విషయం వివరించుదాం. ఇది సకల దేవుళ్ళ సమస్య కదా!" అన్నాడు విష్ణుమూర్తి.

"పార్వతి అలా వాహ్యాళికెళ్ళింది. ముందు నీవు పద. ఆమెను తోడ్కొని వస్తాను" అన్నాడు శివుడు.

"సమయం లేదు. ఆకాశవాణితో అందరికీ కబురంపుదాం. తక్షణం నాతో రా" విష్ణుమూర్తి హడావిడి చేశాడు.

ఇద్దరూ ఒక్కసారిగా అదృశ్యమయ్యారు.

* * *

తర్జనభర్జనలయ్యాక ఖచ్చితంగా చెప్పేశాడు బ్రహ్మ.

"మీరెన్నైనా చెప్పండి. మీకు అనుమతినొసంగను".

విష్ణుమూర్తి వెనక్కి తగ్గలేదు. "మీది ఏకపక్ష నిర్ణయం. అందరి దేవుళ్ళ అభిప్రాయాలను పరిగణించండి" అన్నాడు.

అభిప్రాయ సేకరణలో విష్ణుమూర్తి వాదనే నెగ్గింది.

"ఐతే ఒక్క షరతు" అన్నాడు బ్రహ్మ – ఒక మెట్టు దిగి.

"భక్తులు పెట్టే నైవేద్యం నేటినుంచి మీరు నిరభ్యంతరంగా స్వీకరించవచ్చు. కానీ..."

"కాని?" విష్ణుమూర్తి ఆతృతగా అడిగాడు.

"ఏ భక్తులయితే నిజాయితీతో, నిష్కల్మషంతో, కష్టార్జితంతో సంపాదించిన సొమ్ముతో నైవేద్యం పెడతారో... ఆ నైవేద్యం మాత్రమే మీకు అరుగుదల అవుతుంది. అక్రమార్జనతో పెట్టిన నైవేద్యం మాత్రం అరుగుదల కాదు."

"ఆ నైవేద్యం మేమసలు ముట్టం కదా!" అన్నాడు శివుడు.

బ్రహ్మ చిరునవ్వు నవ్వాడు. "ఆ తేడా మీకు అరగించేవరకూ తెలియదు. అజీర్తి కారణంగా మాత్రమే మీరు గ్రహించగలరు."

"మేం దేవుళ్ళం. మాకు జీర్ణం, అజీర్ణం సమస్యలేమిటి?" విస్మయం చెందాడు శివుడు.

"సృష్టి విరుద్ధమయిన నిర్ణయం తీసుకున్నారు మీరు. అనుమతి నొసంగునపుడు దాని పర్యవసానం యోచించడం నా విధి" అన్నాడు బ్రహ్మ.

కూడబలుక్కున్నారు దేవుళ్ళందరూ. ఒప్పుకుని బ్రహ్మ దగ్గర నుండి శలవు తీసుకుని నిష్క్రమించారు.

దేవలోకంలో ప్రకటన విడుదలైంది.

"దేవుళ్ళూ, దేవతలూ – వారికి భక్తులు సమర్పించిన నైవేద్యం స్వీకరించవచ్చును. తప్పనిసరిగా స్వీకరించవలెను."

* * *

"అరగంట ఓపిక పట్టలేక పోయాడు వెధవ. ఆ చిట్టిగాణ్ణి పిలవండి ప్రసాదం తింటాడు" పూజ గదిలోకి వెళ్ళబోతూ భర్తతో అంది సుజాత.

రోడ్డు మీద ఇరుగుపొరుగు పిల్లల్తో క్రికెట్ ఆడుకుంటున్న చిట్టిబాబును పిలుచుకొచ్చాడు రామకృష్ణ.

పూజగదిలో నుండి కెవ్వున కేక వినపడింది. ఒక్క అంగలో పూజగదిలోకి వెళ్ళాడు రామకృష్ణ. నైవేద్యం వండిన పాత్ర సుజాత చేతిలో వుంది. పాత్ర ఖాళీగా వుంది. సుజాతకు నోటిమాట లేదు. కొయ్యబారిపోయింది,

వేసిన తలుపు వేసినట్లుగానే వుంది. కుక్క దూరే అవకాశం లేదు. శేరు బియ్యం పొంగలి. దొంగచాటుగా చిట్టిబాబు తినే అవకాశం లేదు. అంతలోనే అంతా ఎలుకలు తినే అవకాశమూ లేదు.



## నేములో నేమున్నది...

ఇది 'నేమ్' వార్... అమృతారావ్‌కు కొత్త చిక్కు వచ్చిపడిందిట. వేళాపాళా అంటూ లేకుండా చాలామంది ఇంటికి ఫోన్లుచేసి 'ఏంరోగం నీకు గర్ల్‌ఫ్రెండ్ సినిమాలో ఏవిటా వికారాలు, అలాంటి సినిమాల్లోనేనా వేయడం' అంటూ కోప్పడుతున్నారుట. చెప్పింది తను ఈమధ్య చాలా విచారంగా మొహంపెట్టి. నాకున్న ఇమేజ్ అంతా పోతోందంటూ భారంగా నిట్టూర్చింది కూడా. అమృతా అరోరా పేరూ, నాపేరు దగ్గరగా వుండటంవల్లే కదా ఈ బాధంతా అంటూ వాపోయింది. అరోరా మేమ్‌సాబ్‌ని ఈ విషయం కదిపితే 'ట్రాష్... నాకొచ్చిన పేరు చూసి తనకు కుళ్ళు... తనేం మీనాకుమారి కాదు, అయినా ఇంత పవిత్రపాపిలు సినిమాలకెందుకు వస్తారో' అంటూ చీకాకు పడింది. పాపం అమృత వేసిన 'దీవార్' సినిమా పెద్ద ఫ్లాప్. జనం గోడలు బద్దలు కొట్టుకుని మరీ థియేటర్ల నుంచి బయటకు పారిపోతున్నారు.

భార్యాభర్తలిద్దరూ తల పట్టుక్కూర్చున్నారు.

* * *

భూగోళం భగభగలాడిపోతోంది – నైవేద్యం సంచలనంతో.

''భక్తులు సమర్పించిన నైవేద్యం మాయం. మాయా?! మహాత్యమా. భక్తప్రజానీకపు చిత్త చాంపల్యమా?!'' ఏ టీవీ ఛానల్ తిప్పినా ఫ్లాష్ న్యూసే.

కుగ్రామాల నుండి మెట్రోపాలిటన్ నగరాల వరకూ ఊగిపోతున్నాయ్ – ఇవే వార్తలతో, ఇవే విశేషాలతో.

ఎలక్ట్రానిక్ మీడియా పూర్తిగా ఏకాగ్రత వహించింది. టీవీ ఛానళ్ళు డైలీ సీరియళ్ళనే ప్రక్కనపెట్టినయ్. భక్తులతో ముఖాముఖీ, ప్రముఖ పీఠాధిపతుల విశ్లేషణలు, జ్యోతిష్య శాస్త్రజ్ఞుల సిద్ధాంతీకరణలు, పంచాంగకర్తల పరిశీలనలు... తత్సంఘటన తాలూకు సజీవ ప్రసారాలే.

హృద్రోగ పీడిత వైద్యశాలల్లోకి ఈ వార్తను ఏవిధంగానూ ప్రసారం చేయకూడదని ఆయా ప్రభుత్వాలు ఆజ్ఞలు జారీ చేశాయి.

ప్రజల్లో భయం... ఆందోళన... ఆశ్చర్యం... ఆదుర్దా.

* * *

విష్ణుభగవానుడి ఉదరం నుండి వెలువడిన వింత శబ్దం లక్ష్మీదేవిని ఉలికిపాటుకి గురిచేసింది.

గ్రహించిన విష్ణుమూర్తి అన్నాడు. ''కంగారుపడకు దేవీ! దీనిని 'త్రేపు' అంటారు భూలోకంలో.

నిట్టూర్చింది లక్ష్మీదేవి. ''ఏమి త్రేపులో ఏమిటో! ఎప్పుడూ ఒకవైపే పరుండేవారు. నైవేద్యం ఆరగించటం మొదలుపెట్టిన దగ్గరనుండి వెల్లకిలా పడుకోవడమే కదా. ఉలుకూ లేదు, పలుకూ లేదు''.

''నారాయణ.. నారాయణ...'' నారదుడు ప్రవేశించాడు.

''రా నారదా. బహుకాల దర్శనం. ఏమిటి విశేషాలు?'' అన్నాడు విష్ణుమూర్తి.

''విజ్ఞులు. తమకు తెలియని విశేషాలు ఏముంటవి ప్రభూ!''

''శంకరుని వార్తలేమిటి నారదా?''

''వారు కైలాస పర్వతం ఎక్కుతూ, దిగుతూ వున్నారు ప్రభూ!''

''ఎందుకేమిటి?'' లక్ష్మీదేవి ఆశ్చర్యంగా అడిగింది.

''ఉదర వేదనట. అదేమిటో అర్థంకాక నివృత్తి కోసం తమ దగ్గరకు వచ్చాను.''

సమాధానం చెప్తాడనుకున్న విష్ణుమూర్తి 'అబ్బా' అంటూ పొట్ట నొక్కుకుంటూ విలవిలలాడిపోతున్నాడు.

''ఏమిటి స్వామీ! ఏమైంది'' లక్ష్మీదేవి కంగారు పడింది.

''అబ్బా నారదా! ఏమిటీ బాధ?'' మూలుగుతూ అన్నాడు విష్ణుమూర్తి.

''బోధపడింది ప్రభూ! మీరు ఆరగించుతున్న పలహారాలూ, నైవేద్యాల్లో ముప్పావు వంతు కష్టార్జితం కాని, ధర్మబద్ధం కాని సొమ్ముతో సమకూర్చబడినది.''

''అక్రమార్జన అంత పెరిగిపోయిందా?''

''పన్నులు ఎగగొట్టి దాచిన ధనం, పేదలను దోచినధనం, సామాన్యుల్ని దగాచేసి కూర్చుకున్న ధనం, అక్రమ వ్యాపారాల ద్వారా పేర్చుకున్న ధనం ... ఇదంతా అక్రమార్జనే కదా స్వామీ!''

విష్ణుమూర్తిలో ఆందోళన అధికమైంది. ''ముందు ముందు...''

''ముసలం పుట్టబోతోంది. అటు ఒక్కసారి భూలోకం పరిశీలించండి''.

కళ్ళు పెద్దవిచేసి భూలోకం వైపు దృష్టి సారించారు విష్ణుమూర్తి, లక్ష్మీదేవి.

* * *

రెక్కాడినా డొక్కాడడం కష్టమైపోయిన జనం మెల్లమెల్లగా ఇంట్లో దేవుడి పటాలు కూడా తీసేస్తున్నారు.

దేవుడి పటం వుంటే పూజ చెయ్యాలి. పూజ చెయ్యాలంటే నైవేద్యం పెట్టాలి. నైవేద్యం పెట్టాలంటే డబ్బులుండాలి. డబ్బులు ఎక్కడనుండి తేవాలి?

వొచ్చే కూలీనాలీ డబ్బులు బిడ్డల పేగుల్ని నింపటానికి కూడా చాలడం లేదు. నైవేద్యం పెట్టే స్తోమత ఏది? కూలిజనం నాస్తికులైపోయారు – దేవుడి పటాలను దాచిపెట్టేసి.

''దేవుడు వున్నాడో.. లేడో అన్న డోలాయమాన స్థితిలో మానవ జాతిని వుండనీయండి. అది కలియుగ ధర్మం కూడా. దేవుడు వున్నాడని రూఢీ అయితే మానవులు సంసారాన్నీ, సమాజాన్నీ తన్నేసి హిమాలయాల కెళ్ళిపోతారు – తపస్సుతో తేరగా స్వర్గసౌఖ్యాలు పొందటానికి. ఉన్నాడో, లేడో అన్న సందిగ్ధంతో వున్న మానవులే సమాజంలో వుండి, సంసార దీక్ష సాగిస్తూ కలియుగ ధర్మాన్ని నిర్వర్తిస్తారు''

అత్తెసరు జీవితాలు మధ్యతరగతివి. బ్రతుకంటే భయం. దేవుడంటే భయం. ఇరుగుపొరుగు వాడు ఏమనుకుంటాడో అన్న భయం. నైవేద్యం పెట్టకపోతే నరకానికి వెళ్తానని భయం. అందుకే పెడుతున్నారు. ఎంత? గుప్పెడంత. దేవుడి వేలికి కూడా రానంత.

అంతమాత్రాన దేవుళ్ళకు పెట్టే నైవేద్యాలకు కొరత వుందా అంటే లేదు. నిజానికి దేవుళ్ళకు పెట్టే నైవేద్యం కోటా పెరిగింది.

పదిశాతం భక్తులు పూజలు పెంచేశారు. నైవేద్యాల కోటా పెంచేశారు. దుండగులు సైతం గుండిగల నిండా నైవేద్యం సమర్పిస్తున్నారు. నల్లధనం నైవేద్యం రూపంలో దేవుళ్ళకు నేరుగా అందుతోంది. పుణ్యంకోసం పూర్వం అన్నదానం చేసేవారు. దేవుడే నేరుగా ఆరగిస్తుంటే మధ్యలో మనుషులకెందుకు అన్నదానం?

* * *

''బ్రహ్మదేవా! రక్షించు... రక్షించు. మమ్మల్నీ ఉదరబాధ నుండి విముక్తి కలిగించు'' దేవుళ్ళందరూ బ్రహ్మనివాసం వైపు ఉరుకులు, పరుగులు.

''ఏమైంది?'' రొప్పుతూ.. రోస్తూ గుంపుగా నిలబడిన దేవుళ్ళు, దేవతల ముఖాల్లోకి చూస్తూ అడిగాడు బ్రహ్మ.

''సర్వం తెలిసీ ఏమయిందని అడుగుతావేమిటి స్వామీ! ఇంకొక్క క్షణం కూడా ఈ బాధను భరించలేం... త్వరగా మంత్రజలం తీసుకోండి స్వామీ'' అన్నాడు శివుడు.

''విష్ణుమూర్తికి అంగీకారమో, కాదో!'' బ్రహ్మ ఓరకంట విష్ణుమూర్తిని చూస్తూ అన్నాడు.

''బుద్ధి వచ్చింది'' చెంపలు వాయించుకున్నాడు విష్ణుమూర్తి.

బ్రహ్మ ఉపన్యాస ధోరణిలో చెప్పటం మొదలుపెట్టాడు.

''సావధానంగా వినండి. దేవుడు వున్నాడో.. లేడో అన్న డోలాయమాన స్థితిలో మానవ జాతిని వుండనీయండి. అది కలియుగ ధర్మం కూడా. దేవుడు వున్నాడని రూఢీ అయితే మానవులు సంసారాన్నీ, సమాజాన్నీ తన్నేసి హిమాలయాల కెళ్ళిపోతారు – తపస్సుతో తేరగా స్వర్గసౌఖ్యాలు పొందటానికి. ఉన్నాడో, లేడో అన్న సందిగ్ధంతో వున్న మానవులే సమాజంలో వుండి, సంసార దీక్ష సాగిస్తూ కలియుగ ధర్మాన్ని నిర్వర్తిస్తారు''.

''మరి మేం నైవేద్యం స్వీకరించి దేవుడున్నాడని నిర్ధారించాం కదా'' సందేహం వెలిబుచ్చాడు శివుడు.

''మరపుకి మరో పేరు మానవుడు. మహాత్మా గాంధినే మర్చిపోతున్నారు కాలక్రమేణా. మదర్ థెరిస్సానే మర్చిపోతున్నారు. వారి మహోన్నతత్వం ముందు మన మహత్యం ఏపాటిది? ఇదంతా 'భ్రాంతి' కాబోలు అన్న నిర్ణయానికొచ్చేస్తారు త్వరలోనే'' చిద్విలాసంగా అన్నాడు బ్రహ్మ.

విష్ణుమూర్తి పెద్దగా కేకవేశాడు. ''ఉదరబాధ తీసివెయ్యండి ముందు. ఉపన్యాసం తీరిగ్గా వింటాం''.

''మరి నైవేద్యం సంగతి...'' బ్రహ్మ మాట్లాడబోతుండగా శివుడు అడ్డుకున్నాడు ''నైవేద్యానికొక దణ్ణం. ఇక మేం నైవేద్యం జోలికి పోం''.

బ్రహ్మదేవుడు మంత్రజలం చేతిలో పోసుకున్నాడు. మంత్రం జపిస్తూ చెయ్యి పైకెత్తాడు.

* * *

స్థలం: రాజమండ్రి పురపాలక సంఘ పాఠశాల, ఎనిమిదవ తరగతి గది. తెలుగు పీరియడ్.

రాము: మాష్టారూ! దేవుడు వుంటే నైవేద్యం, పలహారం తినాలి కదా. మరి ఎందుకు తినడం లేదు. అసలు దేవుడు వున్నాడా?''

మాస్టారు: .........

* * *

శేషశయ్యపై చేయిని తలగడగా పెట్టుకుని అరమోడ్పు కన్నులతో నిదురలోకి జారబోతున్న విష్ణుమూర్తి విన్నాడా మాటలు. ఉలిక్కిపడలేదు. హాయిగా నిదురలోకి జారిపోయాడు – లక్ష్మీదేవి కాళ్ళు వొత్తుతుండగా.